## రామాయంపేట మండలంలో ఈదురుగాలులు

- అకాల వర్ష బీభత్సం.. నేలరాలిన మామిడికాయలు
- కూలిన ఇండ్లు, చెట్లు, తడిసిన ధాన్యం
- అక్కడక్కడ వడగండ్లు

4




www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి
People's Voice వార్తపత్రిక

సోమవారం
20-04-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 119

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4






# సాగును మింగిన కంపెనీ!

### లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి పాతరేసిన 'అరబిందో తెరేనియం'

- భారీ సాగునీటి పైప్‌లైన్‌పైనే కంపెనీ నిర్మాణం
- మెయింటెనెన్స్ చేస్తామని నమ్మబలికి.. ఏళ్ల తరబడి నిర్వహణ గాలికి
- పైప్ లైన్ బంద్.. వందల ఎకరాల సాగు ప్రశ్నార్థకం
- మంజీర జలాలు రాక బోరపట్ల, పల్పనూరు రైతుల కన్నీరు
- తెరేనియం ఆగడాలు గుర్తించిన అప్పటి జేసీ చంద్రశేఖర్
- డీపీవోకి ఆదేశాలిచ్చినా పట్టించుకోని వైనం
- అంతేలేని కార్పొరేట్ ఫార్మా కంపెనీ ఆగడాలు
- ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని గ్రామస్తుల వేడుకోలు





అరబిందో గ్రూప్‌కు చెందిన 'ఎపిటోరియా తెరేనియం' కంపెనీ అక్రమాల పుట్ట ఒక్కొక్కటిగా బద్దలవుతోంది. ఇప్పటికే కాలుష్యంతో గ్రామస్తుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ఫార్మా కంపెనీ, ఇప్పుడు వందలాది ఎకరాల సాగునీటిని సైతం మింగేసిన భయంకర వాస్తవం వెలుగులోకి వచ్చింది. రైతుల పాలిట కల్పవృక్షంలా ఉండాల్సిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పక్కా ప్లాన్‌తో సమాధి చేసి, అన్నదాతల పొట్ట కొట్టిన వైనం స్థానికంగా ప్రకంపనలు సృష్టిస్తోంది.

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)

వివరాలు 3లో



## గ్యాస్ అక్రమ నిలువలపై కొరడా

- రాష్ట్ర విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్, సివిల్ సప్లైస్ అధికారుల
- ఏజెన్సీ గోదాం నుండి సరఫరా చేయకుండా, ఇంట్లో అక్రమంగా నిల్వలు
- సాహితీ గ్యాస్ ఏజెన్సీ పై ప్రత్యేక తనిఖీలు. కేసు నమోదు
- వినియోగదారులకు ఇబ్బంది లేకుండా గ్యాస్ సరఫరాపై చేయాలి
- సాహితీ గ్యాస్ ఏజెన్సీ తాత్కాలికంగా ద్వారకా గ్యాస్ ఏజెన్సీకి అప్పగింత
- రాష్ట్ర విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్, సివిల్ సప్లైస్ అధికారుల
- జిల్లా పౌర సరఫరా అధికారి నిత్యానంద

4

# మళ్లీ విధుల్లోకి!

### కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగంలో అవకతవకలు

- జెడ్పీ సీఈవో కనుసన్నల్లోనే వ్యవహారం?
- హత్నూరలో తుంగలో తొక్కుతున్న నిబంధనలు
- పొంతన లేని సమాధానాలతో ఎంపీడీవో
- అది గ్రామ పంచాయతీ పరిధిలోనిది.. మాకే సంబంధం లేదు
- ఇన్చార్జ్ డీపీఓ వివరణ
- తాను ఇన్చార్జ్ పంపిస్తేనే వచ్చానని చెప్పుకుంటున్న ఆపరేటర్
- ఒకసారి రాజీనామా చేస్తే మళ్లీ విధుల్లోకి ఎలా తీసుకుంటారు
- డేటా భద్రతపై ప్రజల ఆందోళన
- కలెక్టర్ దృష్టి సారించాలని వేడుకోలు

5





హత్నూర, ఏప్రిల్ 19 (సిరిన్యూస్): సంగారెడ్డి జిల్లా హత్నూర మండల ప్రజా పరిషత్ కార్యాలయం వివాదాలకు నిలయంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా, నైతికతకు తిలోదకాలిస్తూ ఒక అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిని తిరిగి విధుల్లోకి చేర్చుకోవడం స్థానికంగా పెను దుమారం రేపుతోంది. సర్పంచ్ ఎన్నికల కోసం రాజీనామా చేసి, ఓటమి పాలైన వ్యక్తికి మళ్లీ అదే కుర్చీని కట్టబెట్టడం వెనుక ఉన్న 'అదృశ్య హస్తం' ఎవరిది? అధికారుల అండదండలు లేనిదే ఇది సాధ్యమేనా? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో తలెత్తుతున్నాయి.

# మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు!

- బిజెపి కావాలనే కుట్ర చేస్తోంది
- టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి, ఏప్రిల్ 19 (సిరి న్యూస్):** మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం అని బీజేపీ దుష్ప్రచారం చేస్తోందని, కాంగ్రెస్ పార్టీ మహిళలకు వ్యతిరేకం కాదని టీజీఐఐసీ ఛైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. ఆదివారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలోనే మహిళా బిల్లు ఆమోదం పొందేలా చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. కేవలం బీజేపీ వాళ్లు దీనిని ఒక ఆయుధంగా మార్చుకోవాలని కుట్ర చేశారని విమర్శించారు. డీలిమిటేషన్ లో మహిళా బిల్లును కలపడమే ఇందుకు నిదర్శనమన్నారు. బీజేపీలో ఒక్క మహిళనైన ప్రధాని స్థాయికి తెచ్చారా అని, కాంగ్రెస్ పార్టీలో ఇందిరా గాంధీ ప్రధాని పదవిని చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విషయాల్లో మహిళలకు పెద్దపీట వేస్తూ వస్తోందన్నారు. కేంద్రానికి ధైర్యం ఉంటే పార్లమెంట్ లో మహిళా బిల్లును సెపరేట్ గా ప్రవేశ పెట్టాలని, కాంగ్రెస్ తప్పకుండా మద్దతునిస్తుందన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం డీలిమిటేషన్, మహిళా బిల్లులను వాడుకుంటోందని ఆరోపించారు. తెలంగాణలో మహిళలను కోటీశ్వరులను చేసేలా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన సాగుతోందని చెప్పారు. ఈ సమావేశంలో సదాశివ పేట మున్సిపల్ ఛైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ, సంగారెడ్డి మున్సిపల్ ఛైర్ పర్సన్ కూన వనిత, సదాశివపేట వైస్ ఛైర్ పర్సన్ శిరీష, సీడీసీ ఛైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిపల్లి సత్యనారాయణ, కూన సంతోష్, కిరణ్ గౌడ్, చిరు, సిద్దన్న, మోతీలాల్ నాయక్, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాయమ ఉపాధ్యాయ సంఘం ఎన్నిక

### అధ్యక్షా,కార్యదర్శులుగా ఎస్ శ్రీనివాస్ రావు, ఏ మధుసూదన్ లు ఏకగ్రీవం



**మెదక్ , ఏప్రిల్,19(సిరిన్యూస్)** వ్యాయామ ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా ఎస్ శ్రీనివాస్ రావు,ప్రధాన కార్యదర్శి గా ఏ మధుసూదన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు ఎస్ నాగరాజు తెలిపారు.ఆదివారం మెదక్ టీఎన్జీఓ భవన్ లో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు.ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు విద్యాసాగర్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్ నాగరాజు ఆధ్వర్యంలో పెటాటీస్ డైరీ ఆవిష్కరణ అనంతరం ఎన్నికలు నిర్వహించారు.మెదక్ జిల్లా నూతన వ్యాయమ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవం చేశారు. జిల్లా కోశాధికారిగా కే మహిపాల్, మహిళా అధ్యక్షురాలుగా శారద గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ వ్యాయమ ఉపాధ్యాయ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ వారి సమస్యలపై పోరాడుతామని తెలుపుతూ ఏకగ్రీవానికి కృషి చేసిన పెద్దలందరికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీని టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి రమేష్,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మాధవ రెడ్డి, స్టేట్ ఈసీ మెంబర్ చంద్రమోహన్, స్టేట్ జెంట్స్ సెక్రటరీ శ్వేతా, మరియు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్, రతన్, అశోక్, దేవేందర్ రెడ్డి,వినోద్, రవి, నరేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న చిట్కాలతో ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చు

### జోగిపేట అగ్నిమాపకశాఖ అధికారి టి. శ్రీనివాస్ గౌడ్

**జోగిపేట, ఏప్రిల్ 19, (సిరి న్యూస్):** చిన్న చిట్కాలతో పెద్ద ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చునని జోగిపేట అగ్నిమాపకశాఖ అధికారి టి.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా జోగిపేటలోని నారాయణి షాపింగ్ మాల్, మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు చేయాల్సిన పనులపై వివరించారు. ఇళ్లల్లో గ్యాస్ లీక్ అయి మంటలు వచ్చినప్పుడు పారిపోకుండా మంట వచ్చే ప్రదేశంలో వేలినిపెట్టి ఆరిపివేయాలని మంట తగ్గిపోతుందన్నారు. అంతే కాకుండా తడి బెడ్ షీట్‌ను సిలిండర్ చుట్టూ కప్పివేసినా ప్రమాదం తప్పుతుందన్నారు. అంతే కాకుండా చిన్న ప్లాస్టిక్ బకెట్‌ను దానిపై మూసి వేస్తే కూడా మంటలు ఆరిపోతాయన్నారు. ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు పొగ వ్యాపించడం వల్ల ఊపిరితిత్తుల్లోకి వెళ్లి ఊపిరి ఆగిపోయే ప్రమాదం ఉంటుంది కాబట్టి భూమి మీద చేతులమీద నడుస్తూ బయటకు వెళ్లే ప్రయత్నం చేయాలన్నారు. అగ్నిప్రమాదాల నివారణలో ప్రజల అప్రమత్తత ఎంతో ముఖ్యమని తెలిపారు. ఇళ్లలో, వ్యాపార సంస్థల్లో విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఫైర్ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాణి, షాపింగ్ మాల్ మేనేజర్ పండరి, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.






# హిందూ ధర్మాన్ని కాపాడాలి

- భారీ బహిరంగ సభ.. పెద్ద ఎత్తున తరలివచ్చి న ప్రజలు
- ఆకట్టుకున్న సంస్కృతి కార్యక్రమాలు... వక్తల ఉపన్యాసం

**పాపన్నపేట ఏప్రిల్ 19 (సిరి న్యూస్) :** హిందువులు సంఘీట తమై హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని బ్యాతోల్. తిమ్మాయపల్లి గీత ఆశ్రమం శాంతానంద స్వామీజీ. ఆర్ఎస్ఎస్ మెదక్ జిల్లా కార్యవాహ, ఓంకార్. మహిళ ఉపన్యాసకురాలు గంగాభవాని అన్నారు. ఆదివారం నాడు మండల కేంద్రమైన పాపన్న పేటలోని హైస్కూల్ మైదానంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి మండల పరిధిలోని పలు గ్రామాల నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ బహిరంగ సభ వేదికపై వివిధ పాఠశాల విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. సమావేశానికి ముందు భూమాత. గోమాత. గంగామాత. తులసిమాత. గీతామాత. పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం. సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం, సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా. యువతలో దేశభక్తి పెంపొందించడమే లక్ష్యమన్నారు. ధర్మం, సంస్కృతి, సమాజ నిర్మాణం వంటి అంశాలపై ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కార్య నిర్వహణ అధ్యక్షులు దుర్గేష్, విభాగ్, కార్యవాహ నాగ భూషణం. సంఘం నాయకులు. తోట రవి..సాలె దుర్గేష్ , మనోజ్, వివిధ గ్రామాల సర్పంచులు పలు పార్టీల నాయకులు. మహిళలు. యువకులు. పాల్గొన్నారు..

# ప్రజల ఆరోగ్యానికి ఉచిత వైద్య శిబిరం:ఎమ్మెల్యే జిఎంఆర్



**రామ చ ంద్రపుర ం, ఏప్రిల్ 19, (సిరి న్యూస్):** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముందడుగు వేస్తూ సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని పటాన్‌చెరు డివిజన్ శ్రీనగర్ కాలనీలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మురళీకృష్ణ బెండపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా సాధారణ ప్రజలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సునీత కృష్ణం రాజు, కృష్ణం రాజు, శ్రీధర్ చారి, నర్రా బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.

# ఉచిత వైద్య శిబిరం..



**హత్నూర, ఏప్రిల్ 19, (సిరి న్యూస్)**హత్నూర, మండల పరిధిలోని గుండ్లమాచునూర్ గ్రామంలో సెన్స్ స్కోర్ మెడికల్ ఇన్స్ట్రుమెంట్ పరిశ్రమ యాజమాన్యం, టెస్లా డయాగ్నస్టిక్ సంయుక్తంగా ఆదివారం ఎస్ కే వై ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. షుగర్, బిపి, కంటి పరీక్షలు నిర్వహిం చి వైద్యులు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ శ్రీహరి హాజరై మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించి నిరుపేదలకు ఉచిత వైద్య సదుపాయాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గునుకుంట్ల శంకర్, మాజీ వార్డు సభ్యులు సుంచు శ్రీశైలం, నాయకులు వడ్డే రమేష్ ,మన్నే వీరేశం, శంకరి వెంకటేశం, ఎస్ కే వై ఆర్గనైజేషన్ ప్రతినిధులు మహమూద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సాగును మింగిన కంపెనీ!

## లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి పాతరేసిన 'అరబిందో తెరేనియం'

- భారీ సాగునీటి పైప్‌లైన్‌పైనే కంపెనీ నిర్మాణం
- మెయింటెనెన్స్ చేస్తామని నమ్మబలికి.. ఏళ్ల తరబడి నిర్వహణ గాలికి
- పైప్ లైన్ బంద్.. వందల ఎకరాల సాగు ప్రశ్నార్థకం
- మంజీర జలాలు రాక బోరపట్ల, పల్పనూరు రైతుల కన్నీరు
- తెరేనియం ఆగడాలు గుర్తించిన అప్పటి జేసీ చంద్రశేఖర్
- డీపీవోకి ఆదేశాలిచ్చినా పట్టించుకోని వైనం
- అంతేలేని కార్పొరేట్ ఫార్మా కంపెనీ ఆగడాలు
- ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని గ్రామస్తుల వేడుకోలు

**అరబిందో గ్రూప్‌కు చెందిన 'ఎపిటోరియా తెరేనియం' కంపెనీ అక్రమాల పుట్ట ఒక్కొక్కటిగా బద్దలవుతోంది. ఇప్పటికే కాలుష్యంతో గ్రామస్తుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ఫార్మా కంపెనీ, ఇప్పుడు వందలాది ఎకరాల సాగునీటిని సైతం మింగేసిన భయంకర వాస్తవం వెలుగులోకి వచ్చింది. రైతుల పాలిట కల్పవృక్షంలా ఉండాల్సిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పక్కా ప్లాన్‌తో సమాధి చేసి, అన్నదాతల పొట్ట కొట్టిన వైనం స్థానికంగా ప్రకంపనలు సృష్టిస్తోంది.**

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)





### లిఫ్ట్ ఇరిగేషన్ మాయం..

హత్నూర మండలం బోరపట్ల పరిధిలో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం మంజీర నది నుంచి కోట్లాది రూపాయల వ్యయంతో ఎత్తిపోతల పథకాన్ని (లిఫ్ట్ ఇరిగేషన్) ఏర్పాటు చేసింది. పైప్‌లైన్ ద్వారా మంజీర జలాలను తీసుకొచ్చి బోరపట్ల 'భీముని చెరువు', పల్పనూరు 'పెద్ద చెరువు'లను నింపడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. బోరపట్ల భీముని చెరువు దీని కింద సుమారు 500 ఎకరాల సాగు భూమి ఉంది. పల్పనూరు పెద్ద చెరువు కింద 150 ఎకరాల పంటలు పండుతాయి. మొత్తం సుమారు 650 ఎకరాలకు జీవనాధారమైన ఈ పైప్‌లైన్ వ్యవస్థనే ఎపిటోరియా కంపెనీ తన స్వార్థం కోసం నాశనం చేసింది.

### పైప్‌లైన్ పైనే కంపెనీ నిర్మాణం...

వందల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రధాన పైప్‌లైన్ వెళ్లే దారిలోనే ఎపిటోరియా కంపెనీ తన సామ్రాజ్యాన్ని నిర్మించింది. నిబంధనల ప్రకారం ప్రభుత్వ నీటి పారుదల పైప్‌లైన్లు ఉన్న చోట ఎటువంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టకూడదు. కానీ, ఇవేవీ పట్టించుకోకుండా తెరేనియం బ్లాక్ పేరుతో భారీ భవనాలను పైప్‌లైన్ పైనే నిర్మించారు. భవిష్యత్తులో పైప్‌లైన్ దెబ్బతింటే కంపెనీ నిర్మాణాలను కూల్చాల్సి వస్తుందనే భయంతో, అసలు ఆ లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థనే పని చేయకుండా మూలన పడేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.





### ఏండ్లుగా నిలిచిన నిర్వహణ..

కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద గ్రామానికి సేవ చేయాల్సింది పోయి, కంపెనీ ఆ నిధులను తన స్వార్థానికి వాడుకుంది. లిఫ్ట్ ఇరిగేషన్‌ను మేమే మెయింటైన్ చేస్తాం అని నమ్మబలికిన కంపెనీ యాజమాన్యం, గత కొన్నేళ్లుగా దాని నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేసింది. ప్రస్తుతం లిఫ్ట్ పని చేయకపోవడానికి మోటార్లు సరిగా లేవు అనే కుంటి సాకులు చెబుతూ రైతులను వంచిస్తోంది. దానికి అసలు ఉద్దేశం ఏంటంటే పైప్‌లైన్ నిర్వహణ చేపడితే భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే కంపెనీని కూల్చి మరమ్మతులు చేపట్టాల్సి ఉంటుంది. అదంతా చాల వ్యయ ప్రయాసలతో కూడుకున్న వ్యవహారం కాబట్టి.. కంపెనీ పకడ్బందీగా తన కింద పైప్ లైన్ ను అణిచివేయడమేనని స్పష్టమవుతోంది.



### నిబంధనలకు విరుద్ధమన్నా..

గతంలో ఈ వివాదంపై గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అప్పటి జాయింట్ కలెక్టర్ (జేసీ) చంద్రశేఖర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పైప్‌లైన్‌పై కంపెనీ నిర్మాణాలు చేపట్టడం అక్షరాలా తప్పని తేల్చి చెప్పారు. ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఏళ్లు గడుస్తున్నా ఆ ఆదేశాలు బుట్టదాఖలయ్యాయి తప్ప ఒక్క ఇటుక కూడా కదలలేదు. అధికారులపై కంపెనీ మేనేజ్‌మెంట్ ఏ స్థాయిలో ఒత్తిడి తెస్తుందో దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు.

### ఒకరిపై ఒకరు నెట్టుకుంటున్న శాఖలు...

ఈ అక్రమ అనుమతులపై టీఎస్ ఐపాస్ అధికారులను ప్రశ్నిస్తే, 'ఇరిగేషన్ శాఖ మాకు పైప్‌లైన్ ఉన్నట్లు సమాచారం ఇవ్వలేదు అందుకే పర్మిషన్ ఇచ్చాం' అని సమాధానం చెప్పగా... ఇరిగేషన్ శాఖను అడిగితే రెవెన్యూ శాఖ మాకు సమాచారం ఇవ్వలేదని చెప్పారని గ్రామస్తులు చెబుతున్నారు.. ఇలా ఒక శాఖపై మరోశాఖ నెపం నెట్టుకోవడం పలు అనుమానాలకు తావిస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ శాఖలను ఇలా మేనేజ్ చేసుకుంటూ అరబిందో కంపెనీ వందల ఎకరాల పంట భూములను బీడుగా మార్చేసింది.

### మొదట ఆంకాలజీ.. తర్వాత తెరేనియం..

కంపెనీ తన విస్తరణను కూడా చాలా తెలివిగా ప్లాన్ చేసింది. మొదట ఆంకాలజీ బ్లాక్ కట్టేటప్పుడు పైప్‌లైన్ పక్క నుంచి నిర్మాణం చేపట్టి అధికారులను నమ్మించింది. ఆ తర్వాత ఏకంగా పైప్‌లైన్ పైనే తెరేనియం బ్లాక్‌ను నిర్మించి పంపింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. కంపెనీ తన లాభాల కోసం అటు గ్రామస్తుల ప్రాణాలను (కాలుష్యం ద్వారా), ఇటు రైతుల జీవనోపాధిని (సాగునీరు ఆపేయడం ద్వారా) బలితీసుకుంటోంది.

### సర్కార్ భూముల ఆక్రమణే ధ్యేయమా?..

ఒకపక్క ప్రభుత్వ భూములను ఆక్రమించడం, మరోపక్క స్థానిక యువతకు ఉద్యోగ భద్రత కల్పించకపోవడం, ఇంకోపక్క సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేయడం.. ఇదీ ఎపిటోరియా అసలు స్వరూపం. కేవలం బోరు గుంతలు సరిగా లేవనే సాకుతో కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆస్తిని, రైతుల భవిష్యత్తును బుడిదలో పోసిన పన్నీరుగా మార్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, పైప్‌లైన్ పై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి, లిఫ్ట్ ఇరిగేషన్‌ను పునరుద్ధరించాలని బోరపట్ల, పల్పనూరు రైతాంగం డిమాండ్ చేస్తోంది.

# రామాయంపేట మండలంలో ఈదురుగాలులు

- అకాల వర్ష బీభత్సం.. నేలరాలిన మామిడికాయలు
- కూలిన ఇండ్లు, చెట్లు, తడిసిన ధాన్యం
- అక్కడక్కడ వడగండ్లు

**రామాయంపేట, ఏప్రిల్ 19 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో భారీ మార్పులు చోటుచేసుకుని ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. నిన్న మొన్నటి వరకు విపరీతమైన ఎండలతో తీవ్ర ఇబ్బందులు పడిన ప్రజలకు ఈ వర్షం తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ, పలు ప్రాంతాల్లో నష్టం మిగిల్చింది. సాయంత్రం వేళ ఆకాశం మబ్బులతో కమ్ముకుని గాలులు బలంగా వీచడంతో పాటు వర్షం కురవడంతో పట్టణం చల్లబడింది. అయితే ఈ అకాల వర్షం అన్నదాతకు ఆందోళన కలిగించింది. గాలి వేగానికి పలు గ్రామాల్లో చెట్లు విరిగి రోడ్లపై పడిపోయాయి. పట్టణంలోని కాలనీలలో కూడా చెట్ల కొమ్మలు విరిగిపడి రాకపోకలకు అంతరాయం కలిగింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కూడా కొంతసేపు నిలిచిపోయినట్లు సమాచారం. పట్టణంలో విద్యుత్ సరఫరాను నిలిపి వేశారు. ముఖ్యంగా ఈదురుగాలుల ప్రభావంతో మామిడి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పండ్ల దశలో ఉన్న మామిడికాయలు నేల రాలడంతో రైతులకు భారీ నష్టం వాటిల్లింది. అదేవిధంగా వరి పంటలు, ఇతర సాగు పంటలు కూడా గాలి, వర్షానికి నష్టపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టి పంటను సంరక్షించిన రైతులకు ఈ అకాల వర్షం మరింత భారంగా మారింది. కొన్ని గ్రామాల్లో ఇల్లు కూలిపోయినట్లు సమాచారం. అక్కన్నపేట గ్రామంలో అకాల వర్షం, వడగండ్ల వాన కురిసిందని, బీసీ కాలనీలో ఒక ఇల్లు కూలిపోయిందని, మామిడి, వరి పంటకు నష్టం వాటిల్లినట్లు ఆ గ్రామ సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఎంత మేర నష్టం జరిగిందనే విషయంపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన రైతులకు సహాయం అందించాలని రైతులు కోరుతున్నారు.








## నిలువునా మునిగిన అన్నదత

ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతాంగం విలవిలలాడుతోంది. భారీ వర్షం కురవడంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కళ్లముందే నీటిపాలయ్యాయి. చేతికి వచ్చిన పంట నోటికందకుండా పోవడంతో అన్నదాతలు కన్నీరుమున్నీరవుతున్నారు. ముఖ్యంగా మండలవ్యాప్తంగా వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి నేలవాలగా, అప్పటికే కోసి కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం వర్షపు నీటిలో తడిసి ముద్దయింది. కుప్పలుగా పోసిన ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోతుంటే రైతులు నిస్సహాయ స్థితిలో చూస్తూ ఉండిపోయారు. వరితో పాటు మామిడి రైతుల పరిస్థితి కూడా దారుణంగా తయారైంది. భారీ ఈదురుగాలుల ధాటికి చెట్లపై ఉన్న కాయలు భారీగా నేలరాలాయి. ఈ ఏడాది మంచి లాభాలు వస్తాయని ఆశించిన మామిడి రైతులకు అకాల వర్షం తీరని శోకాన్ని మిగిల్చింది. పెట్టుబడుల కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక, మళ్ళీ సంసారాన్ని ఎలా వెళ్ళదీయాలో అర్థం కాక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయాలని వారు కోరుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని, నష్టపోయిన తమను ఆర్థికంగా ఆదుకోవాలని రామాయంపేట మండల రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

---

## తెల్లాపూర్ డివిజన్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

**రామచంద్రపురం, ఏప్రిల్ 19 (సిరి న్యూస్):** ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉస్మాన్ నగర్‌లో స్కంద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎం.జె.ఎం.ఎస్.ఎస్ అధ్యక్షులు పర్స శ్యామ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను ఆయన పరిశీలించారు. అనంతరం స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యులను అభినందించారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డా. జి.సి. ప్రసన్న కుమార్, డా. శరత్ సాయి (ఆర్థోపెడిక్), డా. మనోజ్ఞ (జనరల్ ఫిజీషియన్), డా. శ్రీనాథ్ వాసగిరి (న్యూరో ఫిజీషియన్), డా. రవిశంకర్ పాల్గొని రోగులకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ అవకాశాన్ని సమీప కాలనీల వాసులు, గ్రామ ప్రజలు, కొల్లూర్ డబుల్ బెడ్‌రూమ్ నివాసులు సద్వినియోగం చేసుకున్నారు.



## గ్యాస్ అక్రమ నిలువలపై కొరడా

- రాష్ట్ర విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్, సివిల్ సప్లైస్ అధికారుల
- ఏజెన్సీ గోదాం నుండి సరఫరా చేయకుండా, ఇంట్లో అక్రమంగా నిల్వలు
- సాహితీ గ్యాస్ ఏజెన్సీ పై ప్రత్యేక తనిఖీలు. కేసు నమోదు
- వినియోగదారులకు ఇబ్బంది లేకుండా గ్యాస్ సరఫరాపై చేయాలి
- సాహితీ గ్యాస్ ఏజెన్సీ తాత్కాలికంగా ద్వారకా గ్యాస్ ఏజెన్సీకి అప్పగింత
- రాష్ట్ర విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్, సివిల్ సప్లైస్ అధికారుల
- జిల్లా పౌర సరఫరా అధికారి నిత్యానంద





**నర్సాపూర్ ఏప్రిల్ 19 (సిరి న్యూస్)** నర్సాపూర్ పట్టణంలోని సాహితీ గ్యాస్ ఏజెన్సీ పై రాష్ట్ర విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ , సివిల్ సప్లైస్ అధికారుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు . గ్యాస్ ఏజెన్సీ ద్వారా ప్రజలకు సరఫరా చేయవలసిన గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను ఏజెన్సీ గోదాం నుండి సరఫరా చేయకుండా, ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచి అనధికారికంగా విక్రయిస్తున్నట్లు గుర్తించామని ఇది నిబంధనలకు విరుద్ధంగా అక్రమ చర్యగా పరిగణలోకి తీసుకున్నామని జిల్లా పౌర సరఫరాల అధికారినిత్యానంద్ తెలిపారు.ఈ వ్యవహారం పై సివిల్ సప్లైస్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సాహితీ గ్యాస్ ఏజెన్సీ పై కేసు నమోదు చేశామని అక్రమ నిల్వలు, అనధికారిక విక్రయాలు ఎక్కడ జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపడతామని ఎవరైనా గ్యాస్ సిలిండర్లను ఇళ్లలో నిల్వ ఉంచి అక్రమంగా విక్రయింస్తే వారిపై కేసులు నమోదు చేసి, కఠిన శిక్షలు అమలు చేస్తామని అవసరమైతే లైసెన్స్ రద్దు చేసే చర్యలు తీసుకుంటాము. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గ్యాస్ సరఫరా వ్యవస్థలో అంతరాయం లేకుండా ఉండేందుకు సదరు సాహితీ గ్యాస్ ఏజెన్సీ నిర్వహణను తాత్కాలికంగా ద్వారకా గ్యాస్ ఏజెన్సీ, నర్సాపూర్ కస్టడీగా అప్పగించడం జరిగిందని తెలిపారు.

# మళ్లీ విధుల్లోకి!

## కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగంలో అవకతవకలు



- జెడ్పీ సీఈవో కనుసన్నల్లోనే వ్యవహారం?
- హత్నూరలో తుంగలో తొక్కుతున్న నిబంధనలు
- పొంతన లేని సమాధానాలతో ఎంపీడీవో..
- అది గ్రామ పంచాయతీ పరిధిలో నిది.. మాకే సంబంధం లేదు..
- ఇన్చార్జ్ డీపీఓ వివరణ
- తాను ఇన్చార్జ్ పంపిస్తేనే వచ్చానని చెప్పుకుంటున్న ఆపరేటర్
- ఒకసారి రాజీనామా చేస్తే మళ్లీ విధుల్లోకి ఎలా తీసుకుంటారు..
- డేటా భద్రతపై ప్రజల ఆందోళన..
- కలెక్టర్ దృష్టి సారించాలని వేడుకోలు



**హత్నూర, ఏప్రిల్ 19 (సిరిన్యూస్): సంగారెడ్డి జిల్లా హత్నూర మండల ప్రజా పరిషత్ కార్యాలయం వివాదాలకు నిలయంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా, నైతికతకు తిలోదకాలిస్తూ ఒక అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిని తిరిగి విధుల్లోకి చేర్చుకోవడం స్థానికంగా పెను దుమారం రేపుతోంది. సర్పంచ్ ఎన్నికల కోసం రాజీనామా చేసి, ఓటమి పాలైన వ్యక్తికి మళ్లీ అదే కుర్చీని కట్టబెట్టడం వెనుక ఉన్న 'అదృశ్య హస్తం' ఎవరిది? అధికారుల అండదండలు లేనిదే ఇది సాధ్యమేనా? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో తలెత్తుతున్నాయి.**




### రాజీనామా నాటకం.. మళ్లీ విధుల్లో ప్రత్యక్షం!

వివరాల్లోకి వెళ్తే.. హత్నూర మండల పరిషత్ కార్యాలయంలో నవీన్ కుమార్ అనే వ్యక్తి గతంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేసేవారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, సర్పంచ్‌గా పోటీ చేసేందుకు ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రభుత్వ/అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు రాజీనామా చేయడం తప్పనిసరి. ఆ నిబంధన ప్రకారమే నవీన్ కుమార్ తన పదవికి రాతపూర్వకంగా రాజీనామా సమర్పించారు. అయితే, ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత, ఆయన మౌనంగా ఇంటికి పరిమితం కాకుండా.. మళ్లీ అదే కార్యాలయంలో, అదే హోదాలో విధులకు హాజరవుతుండడం విస్మయానికి గురిచేస్తోంది.

### అధికారుల పొంతన లేని సమాధానాలు..


ఈ వ్యవహారంలో ఉన్నతాధికారుల పాత్రపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా మండల అభివృద్ధి అధికారి, జెడ్పీ సీఈవో (ఇంచార్జ్ డీపీఓ) తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై ఎంపీడీవోను వివరణ కోరగా, ఆయన చెబుతున్న సమాధానాలు నమ్మశక్యంగా లేవు. ఆయన ప్రైవేట్ ఉద్యోగి మాత్రమే, అవసరమైనప్పుడే పిలుస్తాం అని చెబుతూనే, నెలకు రూ.9,500 సొంత నిధుల నుంచి చెల్లిస్తున్నామని చెప్పడం గమనార్హం. అసలు ప్రభుత్వ కార్యాలయంలో 'ప్రైవేట్ వ్యక్తులు' డేటా నిర్వహణ చేయడం ఏ చట్టం ఒప్పుకుంటుంది? కీలకమైన ప్రభుత్వ రికార్డులను ఒక ప్రైవేట్ వ్యక్తి చేతిలో పెట్టడం పారదర్శకతకు విరుద్ధం కాదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### జెడ్పీ సీఈవో దాగుడుమూతలు

మరోవైపు, సదరు ఆపరేటర్ తాను జెడ్పీ సీఈవో ఆదేశాల మేరకే విధుల్లో ఉన్నట్లు చెప్పుకుంటుండడం గమనార్హం. దీనిపై ఇంచార్జ్ డీపీఓగా ఉన్న జెడ్పీ సీఈవోను వివరణ కోరితే.. 'మాకు సంబంధం లేదు, ఆ నియామకం గ్రామ పంచాయతీ పరిధిలోనిది' అని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఉన్నతాధికారిగా తన పరిధిలోని కార్యాలయంలో నిబంధనల ఉల్లంఘన జరుగుతుంటే పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### డేటా భద్రతపై ప్రజల ఆందోళన..

మండల పరిషత్ కార్యాలయం అంటే మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి పనులు, నిధుల మళ్లింపు, సంక్షేమ పథకాల డేటా ఉండే కీలక కేంద్రం. రాజీనామా చేసిన వ్యక్తికి మళ్లీ అవే తాళాలు అప్పగించడం వల్ల డేటా తారుమారయ్యే అవకాశం ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. ఒకసారి వ్యవస్థ నుంచి తప్పుకున్న వ్యక్తిని, అది కూడా రాజకీయాల్లో తలమునకలైన వ్యక్తిని మళ్లీ అదే సీటులో కూర్చోబెట్టడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అని స్థానికులు మండిపడుతున్నారు.



మండల ప్రజా పరిషత్ కార్యాలయం — హత్నూర, జిల్లా సంగారెడ్డి

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా పంచాయతీ అధికారి,
సంగారెడ్డి గారికి .

లేఖ సంఖ్య ఏ1/71/౨౦౨౫, తేదీ ౨౯.11.౨౦౨౫.

విషయం : హత్నూర మండలానికి చెందిన డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజీనామా గురించి సమాచారం — పంపడం.
సందర్భం : రాజీనామా లేఖ తేదీ ౨౯.11.౨౦౨౫

*****

పై విషయ సందర్భమునుపురస్కరించుకొని తమరికి తెలియజేయునది ఏమనగా హత్నూర మండల పరిషత్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ CH నవీన్ కుమార్ గారు, స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ నామినేషన్ దాఖలు చేయడానికి నిర్ణయించుకోవడంతో, ఎన్నికల నియమావళి ప్రకారం తమ పదవికి రాజీనామా సమర్పించారు.

ఈ మేరకు వారి రాజీనామా పత్రాన్ని మండల పరిషత్ కార్యాలయం స్వీకరించినట్లు తమరికి తెలియజేస్తున్నాను. తదుపరి అవసరమైన పరిపాలనా చర్యలు చేపట్టవలసిందిగా మనవి.

"భవదీయ"

మండల పరిషత్ అభివృద్ధి అధికారి
MPP హత్నూర.

దీని ప్రతులు:
1. డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజీనామా పత్రం

### చర్యలకు వెనకాడుతున్న ఉన్నతాధికారులు

ఈ మొత్తం వ్యవహారంలో ఎంపీడీవో, జెడ్పీ సీఈవో ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాజకీయ ప్రయోజనాల కోసమో లేదా ఇతర ప్రలోభాల కోసమో ఈ నిబంధనల ఉల్లంఘనను ప్రోత్సహిస్తున్నారని స్థానికులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. కాగా, ఈ విషయమై తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా విధుల్లో కొనసాగుతున్న ఆపరేటర్‌ను తొలగించడమే కాకుండా, ఆయనను ప్రోత్సహిస్తున్న ఎంపీడీవో, జెడ్పీ సీఈవోలపై శాఖాపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని హత్నూర మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.





### నిబంధనలు ఏం చెబుతున్నాయి?

ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఎన్నికల్లో పోటీ చేయడానికి రాజీనామా చేసిన ఏ ఉద్యోగి అయినా, తిరిగి విధుల్లో చేరాలంటే తగిన కారణాలతో ఉన్నతాధికారుల నుంచి లిఖితపూర్వక అనుమతి పొందాలి. కానీ, ఇక్కడ అలాంటి నియామక ఉత్తర్వులు లేవని స్వయంగా ఎంపీడీవోనే ఒప్పుకుంటున్నారు. ఆర్డర్ కాపీ లేకుండా విధుల్లో చేర్చుకోవడం, ప్రభుత్వ కార్యాలయంలో కుర్చీ వేసి కూర్చోబెట్టడం కేవలం అధికారుల అండదండలతోనే సాధ్యమని స్పష్టమవుతోంది.